# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.02.12.2018.**

## ఎటువంటి బిల్లులు లేకుండా వెండి వస్తువులను తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

***నిందితుల వద్ద నుండి సుమారు రూ.79.56 లక్షల విలువ చేసే 221.2 కేజీల వెండి వస్తువులు మరియు ఐదు సెల్‌ఫోన్‌లు, రూ.10,000 నగదు స్వాధీనం***

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసిన కమీషనర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు వివిధ రకాల నేరగాళ్లను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎటువంటి బిల్లులు లేకుండా వెండి వస్తువులను తరలించడానికి ప్రయత్నిస్తున్న నలుగురు సభ్యులను ది.02.12.2018న విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పాటు నిందితుల వద్ద నుండి ***నిందితుల వద్ద నుండి సుమారు రూ.79.56 లక్షల విలువ చేసే 221.2 కేజీల వెండి వస్తువులు మరియు ఐదు సెల్‌ఫోన్‌లు, రూ.10,000 /- నగదు స్వాధీనం*** చేసుకోవడం జరిగింది.

విచారణలో...రాజస్థాన్‌కు చెందిన రాజు సింగ్ రాథోడ్(37), అర్జున్ సింగ్(37) ఇద్దరు అన్నదమ్ములు వీరు 10 సంవత్సరాల క్రితం విజయవాడ వచ్చి వన్‌టౌన్ నందు వెండి వ్యాపారం చేసేవారు. ఈ వ్యాపారంలో వీరిద్దరికి మంచి అనుభవం ఉండటంతో సుమారు సంవత్సరం క్రితం విజయవాడ, వన్‌టౌన్, మార్వడీ టెంపుల్ రోడ్డులో ఒక ఇంటిలోని మోదటి అంతస్తులో రాజు సింగ్ రాథోడ్(37), అర్జున్ సింగ్(37)లు అద్దెకు తీసుకుని మహారాష్ట్రాలోని, కోలాపూర్ పరిసర ప్రాంతాలనుండి ఎక్కువ మొత్తంలో వెండిని కొనుగోలు చేసి ఆ కొనుగోలు చేసిన దానిలో 10 శాతం మేరకే బిల్లులు తీసుకుని మిగిలిన 90 శాతం అక్రమ మార్గంలో ఎటువంటి జి.ఎస్.టిని చెల్లించ కుండా విజయవాడ తీసుకుని వచ్చి ఆ వెండితో వివిద రకాల వస్తువులను తయారు చేయించి వాటిని రాజమండ్రి, గుడివాడ, ఏలూరు, గుంటూరు పరిసర ప్రాంతాలలోని షాపులకు అధిక లాభానికి అమ్మడం జరిగుతుంది. ఈ విధంగా వీరు గవర్నమెంట్‌కు ఎటువంటి ట్యాక్స్‌ను చెల్లించకుండా గవర్నమెంట్‌ను మోసం చేస్తు అధిక లాభార్జన గడిస్తున్నారు. వీరు సొంత లాభాలను గడిస్తు ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతున్నారు. ఈ రోజు వారి వద్ద పని చేసే ప్రజాపతి గణపతి(28), నరేష్ మాలి(24)లతో కలసి తయారు చేసిన వెండి వస్తువులను తరలించేందుకు ప్రయత్నిస్తుండగా టాస్క్‌ఫోర్సు పోలీసులకు అందిన సమాచార మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసిపి శ్రీ జి.రాజీవ్‌కుమార్ గారి ఆధ్వర్యంలో వలపన్ని చాకచక్యంగా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి సుమారు ***రూ.79.56 లక్షల విలువ చేసే 221.2 కేజీల వెండి వస్తువులు మరియు ఐదు సెల్‌ఫోన్‌లు, రూ.10,000 /- నగదు స్వాధీనం***.

విజయవాడ నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక పనుల గురించి ఎవరికైనా సమాచారం ఉన్న యెడల పోలీస్ కంట్రోల్ రూమ్ నెం. 2579999, 2576956 గాని, డయల్ 100కు గాని, 4వ లయన్ యాప్ ద్వారా గాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నంబరు 7328909090, “చేరువ” నేర నియంత్రణ అవగాహన రథం లేదా మీ దగ్గరలో ఉన్న ఇంటర్‌సెప్టర్ వాహనంలో విధులు నిర్వహిస్తు సిబ్బందికి గానీ లేదా టాస్క్‌ఫోర్స్ కార్యాలయం ల్యాండ్‌లైన్.0866 2575235కు గాని సమాచారం అందిస్తే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విజయవాడ పోలీస్ కమీషనర్ గారు తెలియజేయడమైనది.

-- xx --